## 15 నుంచి ఎస్‌కే క్రియేషన్స్ దాండియా నవరాత్రి ఉత్సవాలు



*ఎస్‌కే నవరాత్రి 2023 దాండియా ఉత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు*

కంటోన్మెంట్, అక్టోబర్ 1: దసరా దుర్గా మాత నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఎస్‌కే క్రియేషన్స్ ఆధ్వర్యంలో ఎస్‌కే నవరాత్రి 2023 పేరిట ఉత్సవాలు సికింద్రాబాద్ బోయిన్‌పల్లిలోని మల్లారెడ్డి గార్డెన్స్‌లో ఈ నెల 15 నుండి 24 వరకు ప్రతిరోజూ రాత్రి 7 నుంచి 11 గంటల వరకు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ, ప్రమోషన్‌ను ఆదివారం మల్లారెడ్డి గార్డెన్స్‌లో పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్‌కే నవరాత్రి ఉత్సవాల సీఈఓ శ్రీకాంత్, కో ఫౌండర్ సాయికిరణ్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొని ఎస్‌కే నవరాత్రి 2023 ఉత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించి దాండియా సాంస్కృతిక కార్యక్రమాలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీఈఓ శ్రీకాంత్ మాట్లాడుతూ నగరంలో అతిపెద్ద ఎస్‌కే క్రియేషన్స్ దాండియా ధమాల్ 2023 ఉత్సవాలు ఈ నెల 15 నుండి 24 వరకు 10 రోజులపాటు బోయిన్‌పల్లి మల్లారెడ్డి గార్డెన్స్‌లో నిర్వహిస్తునట్లు పేర్కొన్నారు. ఎస్‌కే క్రియేషన్ దాండియా ధమాల్ 2023కు సంబంధించిన టిక్కెట్లు ఈ నెల 5 నుండి ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచడంతో పాటు మల్లారెడ్డి గార్డెన్స్‌లో ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఈవెంట్ సహా నిర్వాహకులు వంశీ, అఖిల్ అభినయ, రాజ్, శ్యామ్, వెంకట్, మౌనిక, తేజ, రుమిన్‌తో పాటు దాండియా కళాకారులూ తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్‌లో ఓబీసీ బిల్లును ప్రవేశపెట్టాలి

ఉస్మానియా యూనివర్సిటీ, అక్టోబర్ 1: ఇటీవల పార్లమెంట్‌లో మహిళా బిల్లును ప్రవేశపెట్టిన విధంగానే ఓబీసీ బిల్లును సైతం ప్రవేశపెట్టాలని తెలంగాణ రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సదవారి సాయితేజ డిమాండ్ చేశారు. తెలంగాణకు ఒక సెంట్రల్ యూనివర్సిటీ, జిల్లాకో నవోదయ స్కూల్ ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్రంలో నూతనంగా జిల్లాలు ఏర్పడినప్పటి నుంచి నవోదయ పాఠశాల కేటాయించలేదని గుర్తు చేశారు. ఈ అంశాలపై ప్రధాని నరేంద్రమోదీకి లేఖ రాస్తున్నట్లు వివరించారు.

## సంప్రదాయక సౌహార్ద్ దివస్ వేడుకలు



బొల్లారం,అక్టోబర్ 1: సంప్రదాయక సౌహార్ద్ దివస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని అనువ్రత సమితి ఆధ్వర్యంలో ఆదివారం సికింద్రాబాద్‌లోఅన్ని మతాల సామరస్యానికి ప్రతీకగా సదస్సు నిర్వహించారు.ఈ మేరకు బొల్లారం రిసాల బజార్‌కు చెందిన మహవీర్ జైన్ సొసైటీ ఉపాధ్యక్షుడు అనిల్ కత్రే హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..విభిన్న మత వర్గాల మధ్య ప్రేమ, సహనం, గౌరవంతో పాటు ఐక్యతా భావాన్ని పెంపొందించేందుకు ఈ సదస్సులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రీటా సురానా,జైన్ సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పవర్ పెన్షనర్స్ అసోసియేషన్ ఎన్నిక

ఖైరతాబాద్, అక్టోబర్ 1 : తెలంగాణ రాష్ట్ర పవర్ పెన్షనర్స్ అసోసియేషన్ ఏర్పాటైంది. ఆదివారం లక్డీకాపూల్‌లోని హోటల్ సంధ్యలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా పి. సుబ్బారావు, టీఎల్ నర్సింహులు, గౌరవ అధ్యక్షులుగా సీఎస్ రమేశ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బీవీఎం స్వామి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎల్‌టీ కుమారస్వామిలను ఎన్నుకున్నారు. అధ్యక్షులు సుబ్బారావు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రిటైర్డ్ అయిన 23వేల విద్యుత్ ఉద్యోగులను కలుపుకొని ముందుకు సాగుతామన్నారు. తమ సమస్యలపై సీఎం కేసీఆర్, సీఎండీ ప్రభాకర్ రావులను కలిసి వినతి పత్రాలు సమర్పిస్తామని తెలిపారు.

# ఇంటింటికీ సంక్షేమ పథకాలు

### చెక్కుల పంపిణీలో డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్

సికింద్రాబాద్,అక్టోబర్1: ప్రతి ఇంటికి వివిధ సంక్షేమ పథకాలను చేర్చిన ఘనత సీఎం కేసీఆర్ ప్రభుత్వానికే దక్కిందని డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ అన్నారు.సికింద్రాబాద్ నియోజకవర్గానికి చెందిన లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్,ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు.ఆదివారం సీతాఫల్‌మండిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. 38 మందికి కల్యాణలక్ష్మి చెక్కులు, 57 మందికి షాదీ ముబారక్ చెక్కులు, 95మందికి సీఎంఆర్‌ఎఫ్ మొత్తం రూ. 1 కోటి 40 లక్షల చెక్కులను పద్మారావుగౌడ్ అంద జేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..సికింద్రాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని,ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సామల హేమ, శైలజ,ప్రసన్నలక్ష్మి,నాయకులు కిషోర్,రామేశ్వర్,కరాటే రాజులతో పాటు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



చెక్కులు అందుకున్న లబ్ధిదారులతో డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్, కార్పొరేటర్లు తదితరులు

# పరిసరాల శుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

### డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతా శోభన్‌రెడ్డి

ఉస్మానియా యూనివర్సిటీ/సికింద్రాబాద్/కంటోన్మెంట్/ అడ్డగుట్ట, అక్టోబర్ 1: పరిసరాల శుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతాశోభన్‌రెడ్డి సూచించారు. జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛత హీ సేవ మాస్ క్లీనింగ్ డ్రైవ్ కార్యక్రమాన్ని తార్నాక డివిజన్ లాలాపేటలోని ప్రొఫెసర్ జయశంకర్ స్టేడియంలో డిప్యూటీ మేయర్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె పారిశుద్ధ్య కార్మికులు, శానిటేషన్ సిబ్బంది, వైద్య ఆరోగ్యశాఖ ఆశవర్కర్లతో కలిసి పరిసరాల్లోని చెత్తను తొలగించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ స్వచ్ఛభారత్ నిర్మించాలని మహాత్మాగాంధీ కన్న కలను మనందరం కలిసి నెరవేర్చాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ హేమలత, వైద్య ఆరోగ్యశాఖ మెడికల్ ఆఫీసర్ సౌశీల్య, రాంకీ సంస్థ అధికారులు, ఆశ వర్కర్లు, ఎస్ఎఫ్ఏలు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.



*లాలాపేటలో ఆస్పత్రి పరిసరాలను శుభ్రం చేస్తున్న డిప్యూటీ మేయర్*

**ఓయూలో...**

ఓయూ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఆర్ట్స్ కళాశాల నుంచి పరిపాలనా భవనం వరకు స్వచ్ఛతా ర్యాలీని నిర్వహించారు. ముందుగా ఆర్ట్స్ కళాశాల ఆవరణలో ఎన్ఎస్ఎస్ వలంటీర్లతో స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ర్యాలీ నిర్వహించి, అక్కడ పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఓయూ వీసీ ప్రొఫెసర్ రవీందర్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ, పీఆర్‌వో ప్రొఫెసర్ ప్యాట్రిక్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ సవీన్ సౌద తదితరులు పాల్గొన్నారు.

**అన్నానగర్, మడ్‌ఫోర్డ్ ప్రాంతాల్లో ..**

పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కంటోన్మెంట్ బోర్డు సీఈఓ మధుకర్‌నాయక్ ప్రజలకు సూచించారు. కంటోన్మెంట్‌లో నిర్వహించిన ఏక్ తారీఖ్ ఏక్ గంట మహశ్రమదాన్ డ్రైవ్‌లో భాగంగా మూడో వార్డులోని అన్నానగర్, మడ్‌ఫోర్డ్ ప్రాంతాల్లో బీఆర్ఎస్ యువ నాయకుడు సాయికిరణ్‌తో కలిసి బోర్డు సీఈఓ మధుకర్ నాయక్, బోర్డు సిబ్బంది స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.

**సీతాఫల్‌మండి డివిజన్‌లో..**

జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛత కార్యక్రమంలో సీతాఫల్‌మండి డివిజన్ కార్పొరేటర్ సామలహేమ పాల్గొన్నారు.డివిజన్ పరిధిలోని బీదల బస్తీ,టీఆర్‌టి క్వార్టర్స్,శ్రీనివాస్‌నగర్ కాలనీ తదితర ప్రాంతాలలోని వీధులు,పార్కులను శుభ్రం చేసే సుందరీకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ సిబ్బంది ,ఎస్ఎఫ్ఐ బీఆర్ఎస్ నాయకులు నర్సింగ్‌రావు,బాబు రావు,రవీందర్‌సాగర్ తదితరులు పాల్గొన్నారు.

**అడ్డగుట్టలో**

ప్రజల భాగస్వామ్యంతోనే పరిసరాల పరిశుభ్రత సాధ్యమవుతుందని ఇండియన్ హాకీ టీమ్ మాజీ కెప్టెన్ ముఖేష్ కుమార్, అడ్డగ్టుట కార్పొరేటర్ లింగాని ప్రసన్న లక్ష్మీ శ్రీనివాస్‌లు అన్నారు. అడ్డగుట్టలోని పలు ప్రాంతాల్లో జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో 'స్వచ్ఛ హీ సేవ' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర గ్రంథాలయ డైరెక్టర్ లింగాని శ్రీనివాస్, గేమ్స్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, శానిటేషన్ డిప్యూటీ ఈఈ మాధవి, సూపర్‌వైజర్ జబ్బర్, పారిశుద్ధ్య సిబ్బంది, బాక్సింగ్, కరాటే, జిమ్నాస్టిక్ కోచ్‌లు, సీనియర్ సిటిజన్స్ పాల్గొన్నారు.

**ఇఫ్లూలో...** ఇంగ్లిష్ అండ్ ఫారెన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీలో క్లీన్‌లీనెస్ డ్రైవ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఇఫ్లూ వీసీ ప్రొఫెసర్ ఇ. సురేశ్‌కుమార్ మాట్లాడుతూ మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా 'ఏక్ తారీఖ్ ఏక్ ఘంటా ఏక్ సాథ్'అనే కార్యక్రమాన్ని భారత ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఇఫ్లూ బయట రోడ్డుపై ఊడుస్తున్న అధ్యాపకులు



బీదల బస్తీ గ్రౌండ్‌లో.. కార్పొరేటర్ సామల హేమ



తుకారాంగేట్‌లో అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్న లక్ష్మి



ఏడో వార్డు తిరుమలగిరి బంజారా నగర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



బొల్లారం కంటోన్మెంట్ పార్కులోబోర్డు మాజీ సభ్యుడు లోక్‌నాథ్,బీఆర్ఎస్ నాయకులు





ఆర్ట్స్ కళాశాల ఆవరణలో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు